


# డా.కావ్య హాస్పిటల్స్‌లో

## మల్టీ స్పెషాలిటీ సేవలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రముఖ డయాబెటాలజీ, బీపీ, థైరాయిడ్, తదితర వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులుగా గుర్తింపు పొందిన డా.కావ్యహాస్పిటల్స్‌లో ఇక నుండి ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవిందర్ యాలముడి, ప్రసూన పారుపల్లి, కావ్య హాస్పిటల్ సీఈఓ డా. కావ్యచంద్ యాలముడి అన్నారు. గడిచిన రెండేండ్ల కాలంలోనే అన్ని వర్గాల ప్రజలకు అరుదైన వైద్య సేవలు అందించి ప్రముఖ హాస్పిటల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కావ్య హాస్పిటల్‌కు వస్తున్న రోగుల అవసరాల దృష్ట్యా హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్‌గా పేరున్న కిమ్స్ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్యులను తమ హాస్పిటల్‌లో సేవలు అందించేందుకు రోగులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా డయాబెటిక్, బీపీ, థైరాయిడ్ తదితర ఎండో క్రైనాలజీ వైద్యంలో అనతికాలంలోనే అందరి మన్ననలు అందుకున్న కావ్య హాస్పిటల్స్‌లో రాబోవు రోజుల్లో మరిన్ని అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగానే ఇక నుండి ప్రతీ నెలా 1,3వ మంగళవారాల్లో హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వ్యాస్కులర్, ఎండో వ్యాస్కులర్ సర్జన్ డా. వెంకటేష్ బొల్లినేని రోగులకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ విభాగానికి సంబంధించి వైద్యం కావాల్సిన వారు కావ్యహాస్పిటల్‌కు వస్తే తగిన వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కే చెందిన మరో ప్రముఖ వైద్యులు, ఇంటర్ వెన్షనల్ పల్మనాలజి వైద్య నిపుణులు డా.సుభకర్ నాదెళ్ల ఇక నుండి కావ్యహాస్పిటల్‌లో ప్రతీ నెలా 2వ బుధవారం రోగులకు అందుబాటులో ఉంటారని డా.కావ్య, రవిందర్ యాలముడి తెలిపారు. వీరితో పాటు మరిన్ని వైద్య సేవలు అతిత్వరలోనే అంచలంచెలుగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



ఆధునిక వైద్యంలో కొత్త పుంతలు తొక్కుతున్న ఖమ్మం నగరంలో తమ హాస్పిటల్‌లోనూ నిపుణులైన వైద్య బృందాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. కావ్య హాస్పిటల్స్ సీఈఓ డా.కావ్యచంద్ రోగులకు 24గంటలూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

### రెండేండ్లలో అరుదైన వైద్య సేవలు...

సరిగ్గా రెండేండ్ల కిందట 2022 ఫిబ్రవరి 12వ తేదీన ఖమ్మం నగరంలోని పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్‌లో ప్రారంభమైన డా.కావ్య హాస్పిటల్స్ గడిచిన రెండేండ్లలోనే అనేక రకాల వైద్య సేవలు అందించి రోగుల మనసు గెలుచుకుంది. ముఖ్యంగా కావ్య హాస్పిటల్ అందించిన వైద్య సేవలను ఒక సారి గుర్తు చేసుకుంటే.. భద్రాచలం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల వయసున్న ఓ బాలుడు 600కు పైగా షుగర్‌తో కోమాలోకి వెళ్లడంతో డా.కావ్య హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఆ బాలునికి వైద్యం అందించిన డా.కావ్యచంద్ 48గంటల్లోనే డయాబెటిక్‌ను నియంత్రణలోకి తెచ్చేందుకు వైద్యసేవలు అందించారు. అనంతరం బాలుడు ఆరోగ్యంతో ఇంటికెళ్లారు. 8ఏండ్ల వయసున్న ఓ బాలిక విపరీతమైన షుగర్‌తో కావ్య హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఈమె కనీసం నడవలేని పరిస్థితుల్లో హాస్పిటల్‌కు రాగా ఆమెను కూడా రెండు రోజుల్లోనే సాధారణ స్థితిలోకి తీసుకొచ్చి ఆరోగ్యంగా ఇంటికెళ్లారు. థైరాయిడ్ గడ్డతో నాలుగైదు సంవత్సరాలుగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. వివిధ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నా తగ్గక కునారిల్లుతున్న ఓ పేషెంట్‌కు కావ్య హాస్పిటల్‌లో ఆరు నెలల పాటు ప్రత్యేకంగా థైరాయిడ్ సమస్యకు మందులు అందించి సర్జరీ అవసరం లేకుండా కేవలం మందులతోనే సదరు రోగికి చికిత్స అందించారు. ఆరు నెలల్లో గొంతులోని థైరాయిడ్ గడ్డ పూర్తిగా కరిగిపోయి సాధారణ పరిస్థితుల్లో వచ్చాడని వారు తెలిపారు. ఒరిస్సాకు చెందిన ఓ యువతి అవాంచిత రోమాలతో వికారమైన వికృత రూపంలో బాధపడుతూ డా.కావ్యహాస్పిటల్ కు రాగా ఆమెకు ప్రత్యేకంగా ఆరు నెలలపాటు వైద్యం అందించి ఆమెను సాధారణ పరిస్థితుల్లోకి తీసుకొచ్చారు. ఇలా పలువురు వివిధ సమస్యలతో తమ హాస్పిటల్‌కు వచ్చిన వారికి నాణ్యమైన, నమ్మకమైన వైద్యం అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపామని తెలిపారు.





### రోగులను కంటికి రెప్పలా కాపాడే వైద్యబృందం, సిబ్బంది..

డా.కావ్య హాస్పిటల్‌కు వచ్చే రోగులను కంటికి రెప్పలా కాపాడుకునే డా.కావ్యచంద్, ఆమె హాస్పిటల్‌లో పనిచేసే శిక్షణ పొందిన సిబ్బంది నిరంతరం రోగులకు కంటికి రెప్పలా కాపాడుతుంటారని వారు తెలిపారు. జనరల్ మెడిసిన్, ఎండోక్రైనాలజీ విభాగం, క్రిటికల్ కేర్, ఐసీయూ, డయాబెటాలజీ, వైద్యసేవలతో పాటు ఎమర్జెన్సీ సేవలను తమ హాస్పిటలో అందుబాటులో ఉంచామన్నారు. 24గంటలు ఫార్మసీ, లాబోరేటరీ, తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అతితక్కువ ధరకే అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తమ హాస్పిటల్‌లో త్వరలోనే అందుబాటోకి రానున్న వ్యాస్కులర్, ఎండో వ్యాస్కులర్ సర్జరీ సేవలు, ఇంటర్ వెన్షనల్ పల్మనాలజీ వైద్య సేవలను ప్రజలు సధ్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అందరికీ అందుబాటులో వైద్యం ఉందన్నారు.

